నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 28 మార్చి 2023



వంతెన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

మహమ్మదాబాద్ : తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారెడ్డి పల్లి వాగుపై1కోటి 41లక్షల అంచనాతో నూతన వంతెన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కేసీఆర్ కృషితో గ్రామాలకు, తండాల ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు అన్ని గ్రామాలకు, తండాలకు రోడ్డు సౌకర్యాలను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నారన్నారు.వర్షాకాలం వచ్చిందంటే కొన్ని గ్రామాలకు వెళ్లలేని పరిస్థితితో రాక పోక నిలిచి పోయి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,మాజీ ఎంపీపీ ఆర్ సంజీవరెడ్డి, డైరెక్టర్లు అశోక్ గౌడ్ ,వెంకటయ్య,సర్పంచులు దేవీభాయి, నీలేష్ నాయక్, ఎంపీటీసీ లక్ష్మి, నాయకులు రామ్ లాల్, అశోక్ రెడ్డి,సూర్యనాయక్,సుధాకర్ పాల్గొన్నారు.

వివాహాలకు ఆర్థికసహాయం

నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన పిట్టల గోపాల్ కూతురు శ్రావణి,ఉల్లిగడ్డల వెంకటయ్య కూతురు శిరీష, కొత్త శ్రీశైలం కూతురు అనిత,పాలమూరి శ్రీలత కూతురు అనిత వివాహానికి చించోడ్ అభిమన్యు రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధా వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, రాజయ్య,పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు మల్లేష్, సీనియర్ నాయకులు పిట్టల రాములు, పార్టీ గ్రామ యూత్ వింగ్ అధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, ఎర్ర కృష్ణ, శేఖర్, ఖాజా, సత్యం, శ్రీను, మనన్, కుమార్, శంకర్, లింగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద రాజకీయాలు చెల్లవు









- ఎరుపెక్కిన నారాయణపేట, గద్వాల
- బైకు ర్యాలీతో దద్దరిల్లిన నగరాలు
- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు.

డప్పు వాయిద్యాలు మహిళలు మంగళహారతులతో ముందు నడవగా ఎర్రసైన్యం కవాతు బైకు ర్యాలీ నాయకుల ప్రసంగాలు పట్టణాలను హోరెత్తించాయి. జానపద కళాకారులతో వేసిన బొడ్డెమ్మ నృత్యాలు అలరింపజేశాయి. బీజేపీ అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ సామాజిక న్యాయం కోసం చేపట్టిన జన చైతన్య యాత్ర రెండో రోజు కోడూరు నుంచి ప్రారంభమైంది. కోయిల్ సాగర్, కోటకొండ మీదుగా దామరగిద్ద నుంచి నారాయణపేట,మరికల్,అమరచింత, ఆత్మకూరు మీదుగా గద్వాల చేరుకున్నది.మహబూబ్‌నగర్ జిల్లా ఎర్రసైనికులు కోటకొండకు వరకు వచ్చి నారాయణపేట జిల్లాకు సాగనంపారు. సుత్తికొడవలితో ఉన్న ఎర్రజెండా నాయకులు భూమి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ గద్దె దియే వరకు పోరాడుతాం. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం. సమ సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతాం. తెలంగాణలో మతోన్మాద రాజకీయాలు చెల్లవు. విప్లవం వర్ధిల్లాలి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నగరాలను హోరెత్తించారు. అనంతరం కోటకొండ తదితర ప్రాంతాలలో భగత్ సింగ్ ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



















మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు పిలుపు నిచ్చారు. సోమవారం ఆ పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర మహబూబ్ నగర్ రూరల్ మండలానికి చేరుకొని మాచన్‌పల్లి ,రామచంద్రపూర్, మణికొండ, గ్రామాల మీదుగా కోయిల్ కొండ మండలం మల్కాపూర్ మీదుగా .కోయిలకొండ మండలానికి చేరుకున్నది. ఈ సందర్భంగా మాచంపల్లి మణికొండ గ్రామాలలో జరిగిన సభలో .వెంకట్ రాములు మాట్లాడుతూ బీజేపీ కార్పొరేట్ విధానాల వల్ల దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.బిజెపి అధికారంలోకి రాకముందు రూ. 450 ఉన్న వంటగ్యాస్ 9 సంవత్స రాలలో రూ. 1150 కి చేరిందని మాండిపడ్డారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని బయటికి తీసి ప్రతి పేదవాన్ని అకౌంట్లో15 లక్షల రూపా యలు జమ చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ఒకపక్క ప్రజాస్వామ్యాన్ని ఖునీచేస్తూ తన అనుచరులైన .అదానీ, అంబానీలకు.ప్రజాధనాన్ని కట్టబెడుతున్నాడన్నారు.దేశ జనాభా ప్రకారం ఉపాధి హామీ పథకానికి2,60,000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బీజేపీ ప్రభుత్వానికి .దళితులు గిరిజనులు పేదలంటే గిట్టడం లేదని మండిపడ్డారు. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మతం అంటున్న మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే పన్ను ఒకే మతం అంటున్న మోడీ ప్రభుత్వం ఒకే కులం దేశంలో ఉండాలని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు.ఈ యాత్ర ఈనెల 24న నిజాంబాద్ లో ప్రారంభించి 10 జిల్లాలు తిరుగుతూ ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాకు చేరుకోవడం జరిగిందన్నారు .ఈ యాత్ర బృందంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్ ,రాష్ట్ర కమిటీ సభ్యుల రమణ ,ఆర్ వెంకట్‌రాములు,రమ,రాష్ట్ర నాయకులు ధర్మానాయక్ విజయ్ ,జిల్లా కార్యదర్శి ఏ రాములు,సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,కార్యదర్శివర్గ సభ్యులు కురుమూర్తి ,చంద్ర కాంత్,జిల్లాకమిటీ సభ్యులు కడియాల మోహన్, రాజ్‌కుమార్, నాయకులు హను మంతు, లింగం, భగవంతు, రాజు, ప్రశాంత్ .నర్సింలు, జహంగీర్, విష్ణు ,మాణిక్యం రాజు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కేంద్రంలో అధికారంలో ఉన్న అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, లౌకికత్వాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గెలిచిన బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండే నైతికత లేదన్నారు. చివరికి అన్నదమ్ముల మధ్య గీత గీసి రెచ్చగొడుతున్నారన్నారు. ఇతర దేశాలలో దాచుకున్న నల్ల డబ్బులు వెలికి తీసి ఒక్కో భారతీయుని ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామన్న మాటలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా రాజ్యాంగాన్ని కాపాడుతూ సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తామన్నారు. కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారు. పరిశ్రమలు నెలకొల్పకపోవడమే గాక ఉన్న పరిశ్రమలను మూసివేయిస్తున్నారన్నారు. రైల్వే పోస్టల్ బ్యాంకింగ్ విమానం వంటి రంగాలను ప్రైవేట్ పరం చేసి లక్షల కోట్లను పారిశ్రామిక వ్యక్తులకు కట్టబెడుతూ పేదలను నిరుపేదలు చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ దేశానికి పొంచి ఉన్న మత తత్వాన్ని పారదోలడానికి బీజేపీకి వ్యతిరేకంగా జన చైతన్య యాత్రకు సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట రాములు, రమ, నాయకులు అరుణ జ్యోతి, శ్రీకాంత్, వినోద్, విజయ్, ధర్మ నాయక్, ప్రసాద్, గోపాల్,ఆంజనేయులు మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు, కిల్లెగోపాల్, కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి, కడియాల మోహన్, భరత్ ,తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : మతోన్మాద పాలకుల నుంచి లౌకికత్వాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర బహిరంగ సభను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టి.సాగర్, ఎన్వి రమణ, రమ, విజయ్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు ఆగర్తొడ్డి వెంకటరాములు, జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు, వైఎస్ఆర్టీపి నాయకుల అత్యూర్ రహమాన్, టిజేఎస్ నాయకులు ఆలూరు ప్రకాష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, నర్మద, జి.రాజు, మద్దిలేటి, ఈదన్న, పరంజ్యోతి, ఉప్పెరు నరసింహ, బి. రాములు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

నవతెలంగాణ-బాలానగర్

ప్రస్తుతం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్వైజర్ సునీత,అనిత సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారి వెంట పాఠశాల హెడ్మాస్టర్ ఏడబ్ల్యూటి మంగమ్మ, రామానుజమ్మ, అంజమ్మ, రేణుక, నరసమ్మ గర్భిణులు ఉన్నారు.

'చిన్నచింతకుంటలో అవినీతి అక్రమాలు'

మహబూబ్ నగర్ : చిన్నచింతకుంట మండలంలో అభివృద్ధి పథకాలలో అవినీతి భూకబ్జాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి కేటి నరసింహారెడ్డి ఆరోపించారు. సోమవారం మండలం మొత్తంగా సమగ్ర సర్వే చేసిన నివేదికను జిల్లా కలెక్టరుకు అందజేశారు. అనంతరం ప్రశాంతి హోటల్లో విలేకరులతో మాట్లాడినారు. మండలం మొత్తంగా 2019 నుండి ఇప్పటివరకు 200 కోట్ల నిధులతో వైకుంఠ దామాలు నిర్మించినట్లు లెక్కలు చెబుతున్న 60 కోట్లకు పైగా అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. వైకుంఠ దానాలు వాగులు చెరువులలో నిర్మించడం అన్యాయమని వారు ఆరోపించారు. ఏ గ్రామంలో సిసి రోడ్లు వేసిన నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అండతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ వెంచర్లు వేసి ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. మండలంలో 130 ఎకరాల భూమి అక్రమానికి గురైనట్టు మా సర్వేలో తేలిందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో రసీదున్ శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సత్యశీల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించే వరకు పోరాడుతాం

మహబూబ్‌నగర్ : పాత పాలమూరు బ్రిడ్జీ నిర్మించేంతవరకు పోరాడుతామని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్ , భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి అన్నారు. సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయంలో వన్ టౌన్ పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన భయపడేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి బ్రిడ్జి నిర్మాణం గురించి వివరించామన్నారు, వన్ టౌన్ నుండి భగీరథ కాలనీ వెళ్లే దారిలో ఉన్న పాత పాలమూరు బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొని అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారిందని కలెక్టరుకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశ అధ్యక్షులు శేరి పాండురంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి కుమార్ ముదిరాజ్, సంపత్ ,విజయ్ జిల్లా ప్రధాన ఉపాధ్యక్షులు పి సత్యం. కౌన్సిలర్ అంజయ్య పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్. సుబ్రహ్మణ్యం. రాజు కమలేకర్. పాల్గొన్నారు.

ప్రజలే నా అన్నదమ్ములు వారి సంక్షేమమే ధ్యేయం : మంత్రి

నవతెలంగాణ - మహబూబ్ నగర్

నియోజకవర్గంలోని ప్రజలంతా నా అన్నదమ్ములతో సమానమని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రతి చిన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం న్యూ టౌన్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 14, 15, 16, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 45, 46, 47, 48, 49 వార్డుల పరిధిలోని ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచేందుకు కార్యకర్తలు, నాయకులు నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పెద్ద నాయకుడి నుంచి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ వారి పరిధిలో ఉండే ప్రజల కోసం కష్టపడి పని చేస్తే జనం నీరాజనాలు పలుకుతారని మంత్రి తెలిపారు. వార్డుల్లో ప్రజా సమస్యలపై నాయకులు ప్రత్యేక దృష్టి సారించా




లన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలు ఏ బాధ్యతలు నిర్వర్తించినా అంకితభావం, ఓపికతో ముందుకు సాగాలని అన్నారు.

రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పార్టీ నేతలంతా కలిసి కట్టుగా పనిచే యాల న్నారు. కష్టపడి పని చేసే వారికి కుల మతాల కతీతంగా పార్టీ తప్పనిసరిగా గుర్తిస్తుందని తెలిపారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని కూడా కలుపుకు పోవాలని, అందరూ కలిసి సమన్వ యంతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయా లన్నారు. ఒకప్పటి మహబూబ్ నగర్ కు ఇప్పటి మహబూబ్ నగర్‌కు అభివృద్ధిలో ఉన్న తేడాను గమనించి, భవిష్యత్తులో మరింత ప్రగతి కోసం మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను రాబోయే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని మంత్రి గత ఎనిమిదేళ్లలో చేసి చూపించారన్నారు. రాష్ట్రంలో ఊహించని విధంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో మహబూబ్ నగర్ ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, డీసీసీబీ వైస్ చైర్మన్ కే వెంకటయ్య, గౌరెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వినోద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ వార్డు కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తున్నందుకే రాహుల్‌పై వేటు : ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం, అదానీ- మోదీల ఆర్థికసంబంధాలపై ప్రశ్నిస్తున్నందుకే ఎంపీ సభ్యత్వానికి అనర్హత వేటు వేశారని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్. సంపత్ కుమార్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం ఎదుట డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ సోమవారం సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొన్న సంపత్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టి స్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారన్నారు.



దేశంలోని ప్రజాసంపదను కొల్లగొడుతున్న విష యాన్ని పార్లమెంట్ లో 'రాహుల్ గాంధీ పదే పదే ప్రశ్నిస్తుండడం వల్ల ఆయనపై కక్షగట్టి అనర్హత వేటు వేశారని విమర్శించారు. ఈ చర్యను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి కాంగ్రెస్ భయపడదని, న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర వల్ల ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని,దీనిని చూసి భయపడిన బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిందన్నారు. దీక్షకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. నిరాహార దీక్షలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శులు ఎస్.వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్, నాయకులు జహీర్ అఖ్తర్, వసంత, బెక్కరి అనిత, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, లక్ష్మీనారాయణ, అవేజ్. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్ బృందం విచారణ

గండీడ్/ మహమ్మదాబాద్ : టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్ర లీకేజీ గండేడ్ మండల వ్యాప్తంగా కలకలం రేపుతుంది. ఈ విహారం రోజుకో మలుపు తిరుగుతుంది. గండీడ్ మండలంలో ఇప్పటికే రేణుక, ఆమె భర్త డాక్య నాయక్,గోపాల్,రాజేశ్వర్,నీలేష్, శ్రీనివాసులను సెట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. లీకేజీ సంబంధించి వివరాలు సేకరిస్తున్నారు తాజాగా మండల పరిధిలోని సల్కార్పెట్ గ్రామానికి చెందిన హామీ పథకంలో టిఏ తిరుపతయ్యకు పేపర్ లీకేజీ విహారంలో అధికారులు అదుపులోకి విచారిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం సల్కర్ పేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం తిరుపతయ్య ఇంటికి వచ్చిన సెట్ అధికారులు ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో సిట్ అధికారులు తిరుపతయ్య తమ్ముడు రాజు మహబూబ్నగర్ తీసుకుపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో ఉమ్మడి గండీడ్ మండల పరిధిలో ఏ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకోగా మరి ఎంతమంది ఈ పేపర్ లీకేజీ విహారంలో ఉన్నారన్న ప్రజల్లో చర్చ జరుగుతుంది.

ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలి : మంత్రి

నవతెలంగాణ - వనపర్తి

పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ నిరోధానికి మునిసిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఐడిఓసీ స్టేట్ ఛాంబర్ లో అభివృద్ధి పనులు, పై సమీక్ష నిర్వహించారు. హరిత ప్లాజా పై సమీక్ష నిర్వహించారు. రోడ్డు వెడల్పు పనులు లైటింగ్ తదితర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తహసీల్దార్ రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిడ్జిల్



గ్రామీణ ప్రాంతాలలో అందత్య నివారణ లక్ష్యంగా కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చారని ప్రజలందరూ కూడా కంటి పరీక్షలు చేయించుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వాడియాల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంధత్వ రహిత తెలంగాణగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉచితంగా అద్దాలు అందజేస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ నాయకుడు సాయిల్ గౌడ్, జడ్పీటీసీశశిరేఖ బాలు, స్థానిక సర్పంచి మంగమ్మ శ్రీనివాసులు, డాక్టర్ కృష్ణకుమార్, వైద్య సిబ్బంది దేవయ్య, నీలమ్మ, నాయకులు మంగలి నరసింహ, సురేందర్ గౌడ్, జగన్ గౌడ్, వెంకటయ్య, నరసింహ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో కాకర్లాల అంజమ్మ (40) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంజమ్మ అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్, రిపోర్టర్ బిమయ్య,నాయకులు చంద్రయ్య, నర్సింగరావు, సత్యం, నర్సిములు, నరసింహ, కృష్ణారాజు, వెంకటయ్య, చంద్రయ్య, యాదయ్య, రవి, అంజి కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో గల హైస్కూల్లో నాకు విద్య నేర్పిన బడిలో నేను పదవ తరగతి చదువుతున్న సమయంలో నాలాంటి సామాన్య విద్యార్థులు ప్యాడ్లు కొనాలంటే ఆర్థికంగా ఇబ్బంది పడేది. అందుకు గాను 2022-2023 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులకు ఇబ్బందులు రాకూడదని చించోడ్ అభిమన్యు రెడ్డి గారి స్ఫూర్తితో కొర్ర హతిరాం నాయక్ ప్యాడ్లులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి మైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ పాఠశాల యజమానియం తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ- మిడ్జిల్

గర్భవతులు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్లు అన్నారు. మండలంలోని బోయిన్పల్లి వెలుగోముల రాణి పేట చిలువేరు గ్రామాలలో కిషోర్ బాలికలకు పౌష్టిక ఆహారం రక్తహీనతపై పాఠశాలలో అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొలికెత్తిన విత్తనాలు ఆకుకూరలు చిరుధాన్యాల సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు కూరగాయలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ అంగన్వాడి టీచర్లు మంజుల, దుర్గానా బేగం, జయలక్ష్మి, అనంతలక్ష్మి, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్లు అంగన్వాడీ, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- మిడ్జిల్

మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో వికలాంగుల కోసం 50 శాతం రాయితీపైన వికలాంగులకు బస్‌పాస్‌లను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అంజమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని వెలుగోముల గ్రామంలో వికలాంగులకు బస్ మేళా నిర్వహించారు. 50శాతం రాయితీ ఉచిత బస్సు పాసులను సర్పంచి సొంత డబ్బులతో వికలాంగులకు బస్సు పాస్‌లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్టీస్ట్ డిపో మేనేజర్ సుజాత, టీఆర్ఎస్ గ్రామ నాయకులు మన్యం, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ ,ఆర్టీసీ సిబ్బంది శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం-లారీ ఢీ డ్రైవర్ కు గాయాలు

నవతెలంగాణ-గండీడ్

ఎదురెదురుగా వస్తున్న డీసీఎం లారీఢీకొని,బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని అంచన్‌పల్లిగేటు సమీపంలోచోటుచేసుకుంది. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్ కాలు విరిగిందని స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై సైదయ్య తెలిపారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే ఆల



కొత్తకోట : ఆపదలో ఉన్న పేదకుటుంబాలకు సీఎం సహాయనిధి ఓ వరం అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ, వివిధ గ్రామాలకి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.16లక్షల విలువజేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కేవలం మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబాలకే వచ్చేవని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే కొంతమందికి ఎల్వోసీలు అందజేసి నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుకేశిని, విశ్వేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , కురుమూర్తి , పాలక మండలి డైరెక్టర్ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
మంగళవారం 28 మార్చి 2023

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి



వేసవిలో దాహం తీర్చే చలివేంద్రాలువిరివిగా ఏర్పాటు చేస్తే ప్రజల దాహార్తి తీర్చినవా రవుతారని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ చలివే ంద్రాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్‌రెడ్డి గృహప్రవేశ వేడుకల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంబడి మాధురి కిరణ్ గౌడ్ , ఎంపీపీ కమలేశ్వరరావు , వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ , రఘునాథ్ రెడ్డి , తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, పానగల్ సింగల్ విండో చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి , ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , సర్పంచులు రఘునాథ్ రెడ్డి, మౌలాలీ,అంజయ్య నాయక్ , బీ ఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు వేణు మాధవరెడ్డి , ఎద్దుల సురేందర్ రెడ్డి , మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వీ.రామన్ విద్యార్థి ప్రతిభ



ఆత్మకూర్ : పట్టణంలోని ఎన్‌వీ రామన్ పాఠశాల విద్యార్థి ఏ . కార్తికేయ భగవద్గీత విలువలు విద్య పోటీలో ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.ఇందుకుగాను సైకిల్‌ను బహుమతిగా అందుకున్నాడు. ఆది వారం జరిగిన వనపర్తి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) వారు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కన పరిచిన విద్యార్థులు మొదటి బహుమతిగా ఎం.వీ రామన్ పాఠశాల విద్యార్థి ఏ. కార్తికేయకు వ్యవ సాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా సైకిల్, మెడల్ సర్టిఫికెట్ అందజేశారు. ఇదే పాఠశాల విద్యార్థులు శైనీ ప్రియ, చందన, సౌమ్య, తెలుగు ఆదిత్యలకు ద్వితీయ బహుమతి లభించింది. విద్యార్థులకు బ్యాగులు , మెడల్స్ , సర్టిఫికేట్లు అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం



ఆత్మకూరు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకూ.. పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ సోమవారం చలివెంద్రన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వేసవిలో ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతగానో ఉపయో గపడు తుందన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోతాహసీల్దార్ సింధుజ, మండల పరిషత్ అధ్యక్షులు బంగా రు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటీశ్వర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, బీ ఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, గడ్డమీద శ్రీనివాసులు ,వెంకట నరసింహారావు , వీఆర్ఏలు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తపై అవగాహన



ఆత్మకూర్ : పట్టణంలోని ఐదో వార్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం చెత్త సేకరించే వాహనంలో వేయాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ఉండాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వార్డు ప్రజలకు గన్ని సంచులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవి కుమార్, కమిషనర్ రమేష్, కౌన్సిలర్ పోషన్న, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

10వ వార్డులో 'కంటివెలుగు'



ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని పదో వార్డులో సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,కమిషనర్ రమేష్,కౌన్సిలర్ తబ్సుమ్ మొసిన్, వార్డుప్రజలు పాల్గొన్నారు.

రెస్టారెంట్ ప్రారంభం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 9వ వార్డు మర్రికుంట రోడ్డులో ప్రియా టిఫిన్ సెంటర్ , రెస్టారెంట్‌ను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ భాషా నాయక్ వుగ్గం తిరుమల్, దేవర్ల నరసింహ,శ్రీను ,హోటల్ యజమాని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు తరలిన నాయకులు

ఆత్మకూరు : వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షకు అమరచింత,ఆత్మకూరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలు దేరారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎంపీగా అనార్హత వేటు వేసిన అంశాన్ని నిరసిస్తూ.. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ నాయకులు, పార్టీ అధికార ప్రతినిధి కే.నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయలుదేరారు.కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్ ,సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు తౌఫిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి, అయూబ్‌ఖాన్, ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, కిసాన్‌సెల్‌మండలఅధ్యక్షుడు హనుమంతు నాయక్,అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



కొత్తకోట : బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతో న్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ సూచించారు. సోమవారం కొత్తకోట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం, మతసా మరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరా డుదామని పిలుపునిచ్చారు. ఈ నెల 28న (మంగళవారం) సీపీఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్ర సభ వనపర్తిలో జరుగుతుందన్నారు. అత్యధికంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతులను లీజ్ పేరుతో దారాదత్తం చేసి ఆరు లక్షల కోట్ల ను రాబట్టుకుంటుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కేంద్రం ఖూనీ చేస్తుందని విమర్శించారు. బీజేపీలో చేరితే ఇంటికి లేకుంటే జైలుకు అనే నినాదంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. న్యాయబద్ధంగా వ్యవరించాల్సిన ఈడీ, సీబీఐలను గుప్పెట్లో పెట్టుకొని పాలిస్తున్నాడని మండిపడ్డారు. దేశంలో జాతీయ రహదారులు, రైలు విద్యుత్ , సబ్ స్టేషన్లు ,పైపు లైన్లు , బొగ్గుగనులు ,టెలీకాం టవర్లు , విమానాశ్రయాలు , ఓడరేవులు ఎఫ్‌సీఐ గోదాం, క్రీడా మైదానంతో సహా కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కార్మిక, ప్రజా ఉద్యమాలపై కేంద్రం ఉక్కుపాదం మోపిందని అన్నారు. అందుకే సీపీఎం పార్టీ జన చైతన్య యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాని మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలు సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలు, ఆక్రమణలపై ప్రజావాణిలో ఫిర్యాదు

వనపర్తిరూరల్ : వనపర్తిలో జరుగుతున్న పలు అక్రమాలు ఆక్రమణలపై సోమవారం జరిగిన ప్రజావాణిలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశామని, ఇంతవరకు ఎలాంటి పురోగతి జరగలేదని ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. వనపర్తి మున్సిపాలిటీలో స్వీపింగ్ మిషన్ ను అనవసరంగా తెచ్చారని అప్పటి నుంచి అది మూలకే ఉందని ఇప్పుడు అది అగ్గిపాలయిందని, దానిపై ఎంక్వయిరీ చేసి నిందితులను శిక్షించాలని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పులో కాలువల నిర్మాణాలు అక్రమంగా జరుగుతున్నాయని ఎలాంటి టెండర్లు వేయకుండా చేసిన తర్వాతనే టెండర్ ప్రక్రియలో అవినీతి ఉందని దానిపై ఎంక్వయిరీ చేయాలని, మారెమ్మకుంట నందు గ్రామ కంట భూమిలో అక్రమంగా షాపులు వేస్తున్నారని, దాన్ని వెంటనే ఆపాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రాం విగ్రహం ఏర్పాటు చేయడానికి తీర్మానం చేసిన భూమిని అక్రమంగా ఆక్రమణకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాని రక్షించాలని సర్వేనెంబర్ 182, 184 భూములలో రియల్ ఎస్టేట్ వెంచర్ వేస్తున్నారని పక్కలో ఉన్నటువంటి 200 సర్వేనెంబర్ భూమిని ఆక్రమించారని ఆరోపించారు.అక్కడ ఉన్నటువంటి గుట్టలను తవ్వివెంచర్లు వాడు కుంటున్నారని, అధికారుల అండదండలతో వేసుకుంటున్నారని దీనిపై చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, రమేష్,అడ్వకేట్‌ఆంజనేయులు,సూర్యనాయక్, పుట్టపాకబాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు అధికం

- ప్రిన్సిపాల్ మాలతి

కొత్తకోట : చిరుధాన్యాల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని ప్రిన్సిపాల్ మాలతి అన్నారు. సోమవారం కొత్తకోట సాంఘిక సంక్షేమ బా లికల గురుకుల పాఠశాలలో పోషణ్ పక్వాడ్ వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మా ట్లాడుతూ ఐక్యరాజ్య సమితి మార్చి 27 నుంచి ఏప్రిల్ 3వరకు చిరుధాన్యాల ప్రాధా న్యత, పోషక విలువలపై అవగాహన వారోత్సవాలు పోషణ ప క్వాడా పేరిట నిర్వహించాలని సూచి ంచినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థి నులు వివిధ రకాల చిరుధాన్యాలను సేకరించి పోషక విలువలపై అవగాహన కల్పించి నట్లు తెలిపారు. ఆహారపు అలవాట్లు మార్చు కోవాలని అన్నారు. చిరుధా న్యాలు,తృణధాన్యాలు చేర్చడం ద్వారా మన భోజనం మరిన్ని పోషక విలు వలు కలిగి చక్కటి ఆరోగ్యం మన సొంతమవుతుందన్నారు. కార్యక మంలో జీవశాస్త్ర ఉపాధ్యాయినులు లక్ష్మీ, ఉపాధ్యాయబృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ



ఆత్మకూరులో..

మాసం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని 8వ అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధా న్యాలు, చేతులు శుభ్రం చేసుకోవడం, అక్షరా భ్యాసం ,అన్న ప్రసన్న ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీపీడీఎస్ అధికారిని భారతి, సూపర్వైజర్ శ్రీలత, పట్టణ అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ రమేష్ ,కౌన్సిలర్ రామకృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో పాత మార్కెట్ యార్డులో వాసవీ కన్యక పరమేశ్వరీ దేవాలయం నిర్మాణానికి ప్రభుత్వ స్థలంకేటాయింపు ప్రొసీడింగ్ ఇచ్చిన ందుకు వనపర్తి జిల్లా ఆర్యవైశ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై. వెంకటేష్, వజ్రాల సాయి బాబా,లగిశెట్టి సాయిప్రసాద్, దాచా శివ కుమార్, గోనూరు యాదగిరి, గుప్తా ,చవ్వ పాండరయ్య, కొత్త బాలకృష్ణ ,లగిశెట్టి అశోక్ ,లారీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం : కలెక్టర్

వనపర్తి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు వారంలోపు పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ జిల్లా అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ ఐ డీ ఓ సీ. మీటింగ్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుంచి 67 దర ఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా ఆదేశించారు. ముఖ్యంగా పోలీసు శాఖలో దరఖాస్తులు. ఎక్కువ పెండింగ్‌లో ఉన్నాయని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్‌వేణు గోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పన్నెండు దరఖాస్తులు

వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 12 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పది భూములకు సంబంధించిన ఫిర్యాదులు , రెండు పరస్పర దాడులకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

పాన్‌గల్ : కొల్లాపూర్ నియోజకవర్గం పాన్‌గల్ మండలం శాఖపూర్ గ్రామంలో రూ.21 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.50 లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు సైడ్ డ్రైనేజీలు నిర్మించామని, గ్రామాభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు అందుకున్నందుకు సర్పం చ్‌ని అందుకు సహకరించిన గ్రామ ప్రజలను అభినందించారు. గ్రామంలోని శివాలయం అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతలలో ఊకచెట్టు వాగు పై నిర్మించిన వంతెనను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వంతెనపై స్వయంగా ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌డ్డి తోలారు. అంతకుముందు గ్రామంలో గ్రామస్తులు ఘ నంగా ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. జెడ్పీటీసీ శివరం జని, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్, ఎంపీటీసీ అలివేలు, టీసన్న , సర్పంచ్ సరోజరాఘవేందర్ , ఉప సర్పంచ్ కు మ్మరి నరసింహ , బీఆర్ఎస్ నాయకులు నరసింహ, వార్డ్ మెంబర్ భాస్కర్, లక్ష్మణ రావు, ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ. ధర్మరాజు, రేచింతల సింగల్ విండో డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం..

వనపర్తి రూరల్ : మంగళవారం జరగనున్న వనపర్తి మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌ను వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సోమవారం ఆహ్వానించారు. పేద విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయాలనికలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు తెచ్చిన నోట్ పుస్తకాలను కలెక్టర్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై కళాజాత

వీపనగండ్ల : తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తూంకుంటలో క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది క్షయ వ్యాధిపై అపో హలు వద్దని డాక్టర్లు సూచించిన మందులు వాడితే నియంత్రించవచ్చు అని పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

వనపర్తి రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో బీఎడ్)లో క్యాంటీన్ నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు ఫారాలు నియమ నిబంధన ఫారాలు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులను సీల్డ్ కవర్లో కొటేషన్‌ను ఏప్రిల్ 6 తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమ ర్పించాలని కోరారు. కవర్లను ఏప్రిల్ 10న సాయంత్రం మూడు గంటలకు తెరిచి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు సెక్యూరిటీ డిపాజిట్లు సమర్పించి కళాశాల నియమనిబంధనలకు అనుగుణంగా క్యాంటీన్ కొనసా గించాల్సి ఉంటుందని సూచించారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
మంగళవారం 28 మార్చి 2023



ఉపాధి పనుల పరిశీలన



తిమ్మాజీపేట : మండలంలోని మరికల్‌లో ఉపాధిహామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను ఎంపీడీవో కరుణ శ్రీ సోమవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మా ట్లాడారు. అదేవిధంగా కూలీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులు సమాంతర పనులతో పాటుగా భూమి అభివృద్ధి పనులను, వాలు కట్టల వంటి పనులను చేయించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఆమె వెంట టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ మోతిలాల్

నవ తెలంగాణ- కందనూలు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారంపై వచ్చిన 20ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో పోషక విలువలు

• ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ



నవతెలంగాణ - తెలకపల్లి

చిరుధాన్యాలతో చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు లభ్యమవుతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే పద్మ అన్నారు. పోషణ పక్షంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో చిరుధాన్యాల ఉపయోగంపై రక్తహీనతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుధాన్యాలలో ఉండే ఐరన్‌శాతం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతిఒక్కరూ చిరుధాన్యాలు వాడాలని సూచించారు. ఈ అవగాహన పోషకాహార పక్షోత్సవాలు పక్షం రోజులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా చిరుధాన్యాలు ప్రతిరోజూ తీసుకోవాలని అలాగే రాగి జావా కొర్రలలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుందని వీటిని ప్రతిరోజు తీసుకోవాలని ఆమె పిల్లలకు వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కె పద్మతోపాటు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌ఆచారి, అంగన్వాడీటీచర్లు చంద్రకళ, అక్బర్, రాధా, రామ చంద్రమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోలార్ వీధిలైట్లు ప్రారంభం

నవ తెలంగాణ - బిజినపల్లి

మండలంలో వీర్బక్ యు యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో లింగసానిపల్లిలో సోమవారం 25సోలార్ వీధిలైట్లు గ్రామపంచాయతీకి అందజేశారు. కార్పొరేట్‌సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద వీధిలైట్లు లేని ప్రదేశంలో సోలార్ వీధిలైట్లు అమర్చారు. దీని ప్రారంభించడానికి వీర్బాక్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ యోగేష్‌కుమార్, గార్గే రీజనల్ మేనేజర్ సిరాజుద్దీన్ కంపెనీ ఆఫీసర్లు అనిల్ కుమార్ నూమాదిన్ కరుణాకర్‌తో పాటు గ్రామ సర్పంచ్ బోనాసి సుగుణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మేకల మాధవరెడ్డికి గ్రామ ప్రజలు వీర్ బాక్ కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు.

తిమ్మాజిపేటకు జిల్లాస్థాయి అవార్డు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు పారిశుద్ధం, రికార్డుల నిర్వహణ, ఆన్ లైన్ నమోదులో ముందు వరుసలో ఉన్న తిమ్మాజీపేట, బావాజీపల్లి గ్రామాలు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక అయ్యాయి. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తిమ్మాజిపేట సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్‌కు బావాజీ పల్లి సర్పంచ్ శ్రీదేవికి అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతి కుమారి అవార్డులను అందజేశా రు. ఈ సందర్భంగా సర్పంచులకు తిమ్మాజిపేట పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, బావాజీ పల్లి పంచాయతీ కార్యదర్శి చిన్నయ్యలకు అదనపుకలెక్టర్, జెడ్పీపరిషత్‌చైర్‌పర్సన్ శాలువాలతో సన్మానించారు. తిమ్మాజిపేట మండలంలో రెండు గ్రామ పంచాయతీలలో సర్పంచులు కార్యదర్శులు అవార్డు అందుకోవడం పట్ల ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీవో బ్రహ్మచారి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగుప్రదీప్, మండల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

సభ్యత్వం రద్దు చేయడం పిరికిపంద చర్య

• కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట

రాహుల్ గాంధీపై అనారత వేటి వేసి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం బిజెపి ప్రభుత్వం పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేటలో అమరవీరుల స్థూపం వద్ద ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష నిర్వహించి మాట్లాడారు.. ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు, దేశ ఐక్యత- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ "భారత్ జోడో యాత్ర" చేపట్టడంతో వచ్చిన ప్రజా ఆమోదాన్ని జీర్ణించుకోలేకనే వయనాడ్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న వారి సభ్యత్వాన్ని రద్దుచేస్తున్నట్లు సెక్రటరీ ప్రకటించడం అనేది బీజేపీ చేస్తున్న కుట్ర.. అన్నారు. అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎంపీపీ లింగమ్మ మండల అధ్యక్షుడు నరసయ్యయాదవ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్లు గౌరీశంకర్, సునీత శ్రీనివాస్‌రెడ్డి, సంధ్య, చెట్టిమ్మ రాఘవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, వెంకట్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కట్ట అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, బలరాంగౌడ్, హరినారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 1.50 లక్షల విరాళం అందజేత

వెల్దండ: గానుగట్టు తండా ఆలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సింగిరెడ్డి వరప్రసాద్ రెడ్డి రెండవ విడత రూ.75 వేలు, బద్రి గాని తండా ఆంజనేయ స్వామి దేవాలయా అభివృద్ధికి హామీ మేరకు రెండో విడతలో భాగంగా రూ.75 వేల చెక్కును మంగళవారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్య వైద్యం, ఉపాధితోపాటు గ్రామాల్లో అసం పూర్తిగా నిలిచిపోయిన ఆలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తు ఆలయాల అభివృద్ధి ప్రదాతగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిలుస్తున్నారన్నారు. అడిగిన వెంటనే చైర్మన్ రాఘవేందర్ రెడ్డి 1,50,000 లక్షల అందించి ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తరుణ్, చందు, నరసింహ, లక్ష్యగన్య తదితరులు ఉన్నారు.



గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలి



• జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

నవ తెలంగాణ -కందనూలు

తమ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కృతనిశ్చయంతో పని చేసినందుకే నేడు జాతీయ స్థాయి అవార్డులు అందుకుంటున్నాయని జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన జాతీయ పం చాయతీ అవార్డులు-2022 ప్రదానోత్సవానికి జెడ్పీచైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా అదనపు కలెక్టర్ మనుచౌదరి అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి సాధించాల్సిన (9) సంకల్పాలు (థీమ్) కేటగిరీల్లో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందికి అవార్డులు మెమోంటోలు ప్రధానం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని రానున్న రోజుల్లో కొనసా గించి అన్ని అంశాల్లో జిల్లాలోని 461 పంచాయతీలు కేంద్రప్రభుత్వం ఇచ్చిన తొమ్మిది సంకల్పాలు వందశాతం సాధించాలని ఆకాం క్షించారు. ఇందుకు గ్రామ సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం వేసవీకాలం ఉన్నందున హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన ప్రతిమొక్కను బతికించుకునే విధంగాకృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సమస్యలు ఉంటాయని ఆ సమస్యలను అధిగమించి వివిధ థీమ్‌లలో కష్టపడి తమ గ్రామ అభివృద్ధికి కృషిచేసిన పంచాయతీ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ జాతీయ దీన్‌దయాల్ పంచాయతీ అవార్డులను (9)కేటగిరీలుగా విభజించి ప్రతి కేటగిరీలో ఉత్తమఫలితాలు సాధించిన మొదటి మూడు పంచాయతీలకు మొదటి, ద్వితీ య, తృతీయస్థానాలు కేటాయించి అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తిమ్మిది కెటగిరిల్లో 1. పేదరిక నిర్మూలన మెరుగైన జీవనోపాధి, 2. ఆరోగ్యకర గ్రామ పంచాయతీ, 3. పిల్లల ఆరోగ్యం స్నేహపూర్వకత 4. తాగునీటి ఇబ్బందులు లేకుండా సరిపడా తాగునీరు 5. శుభ్రత ఆకుపచ్చ గ్రామపంచాయతీ, (క్లీన్ అండ్ గ్రీన్) 6. మౌళిక సదుపాయల్లో స్వయం సమృద్ధి 7. సామాజిక భద్రత బలోపేతం 8. సుపరిపాలన 9. మహిళా స్నేహ పూర్వకత సాధికారత వంటి 9 థీమ్‌లను ఎంచుకొని 2030 నాటికి వీటిని వందశాతం సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. 2022 సంవత్సరానికిగాను ఈ 9 థీమ్‌లలో బాగా కృషిచేసిన గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతి సెక్రెటరీ, సిబ్బందికి సన్మానం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా రాష్ట్రస్థాయిలో మార్చి31న హైదరాబాద్ లోని వ్యవసాయ శాఖ ఆడిటోరియం రాజేంద్రనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి అవార్డులు ఉంటాయని, ఇప్పుడు అవార్డు పొందిన 27 గ్రామ పంచాయితీల సర్పంచులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

జిల్లా నుండి వందశాతం లక్ష్యం సాధించిన 4 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అందులో అల్లపూర్, జూపల్లి, వస్రాం తాండ, ఎర్రవల్లి ఉన్నాయన్నారు. పిల్లల స్నేహపూర్వక సంకల్పంలో మొదటి స్థానంలో ఉన్న అల్లపూర్ గ్రామ పంచాయతి పేరును రాష్ట్ర స్థాయికి పంపించడం జరిగిందన్నారు. స్కీంల వారీగా 461 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులు, సేవలపై కేంద్రప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివరాలు పంపించగా ఉత్తమ ఫలితాలు సాధించిన పంచాయతీలకు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పేరిట పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని 20 మండలాల్లోని గ్రామ పంచాయతీలు థీమ్‌ల వారిగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు అంటే మొత్తం 27 పంచాయతీలకు జాతీయ స్థాయి అవార్డులు వరించినవి బిజినేపల్లి మండలంలోని అత్యధికంగా 5 పంచాయతీలు అవార్డులు సొంతం చేసుకుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీపీవో కృష్ణ, జెడ్పీసీఈవో ఉషా, పీడీడీఆర్‌డీవో నర్సింగ్‌రావు, డీడబ్ల్యూవో వెంకటలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, ఎంపీపీలు, ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీవోలు, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే జన చైతన్యబస్సు యాత్ర

• సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్

నవ తెలంగాణ -కందనూలు



నరేంద్ర మోదీ బీజేపీ అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను మతోన్మాద చర్యలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న జనచైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ అన్నారు. సోమవారం బొం దలపల్లిలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని లౌకిక తత్వాన్ని బీజేపీ నాశనం చేస్తున్నదని ఆవేదనవ్యక్తం చేశారు. మతోన్మాదం పేరా ప్రజలను విడదీ స్తూ పాలిస్తున్నదని అన్నారు. రేపు నాగర్‌కర్నూ ల్ జిల్లాకేంద్రంలో జరిగే బహి రంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. రేపు సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుభాష్, కురుమయ్య, సురేష్, నాగరాజు, కృష్ణయ్య, రాజశేఖర్, పరశురాములు పాల్గొన్నారు.

వంగూరు : కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బయలుదేరిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని చైతన్య యాత్రపోస్టర్‌ను విడుదల చేశారు. సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన జనచైతన్య బస్సు యాత్ర నాగర్‌కర్నూల్ జిల్లాకు మంగళవారం సాయంత్రం చేరుకుంటుందని అన్నారు. ఈ ప్రాంతం నుంచి రైతులు వ్యవసాయ కూలీలు, మహిళలు కార్మికులు, విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



వంగూరులో..

29న చలో హైదరాబాద్

కందనూలు: జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేయగా మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్చి 29న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3గంటలకు టీడీపీ తెలంగాణ ఆధ్వర్యంలో పార్టీప్రతినిధుల సభ జరగనున్నట్లు తెలిపారు. ఈ సభకు జాతీయ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. గ్రామాల్లో పార్టీ ఆవిర్భావదినోత్సవం నిర్వహించి, మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లోలో జరిగే ప్రతినిధుల సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాజీ జిల్లా సహాయక కార్యదర్శి డి బాలకృష్ణ, మాజీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జాఫర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీరామ్, శివనాగరాజు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి టాలెంట్‌టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోనీ లిటిల్ బర్డ్స్ స్కూల్లో చదువుతున్న సీఎల్‌బీ (చుక్క లక్ష్మి బాయమ్మ) హైదరాబాదులో నిర్వహించిన 2022 23 టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని రెండో తరగతి 2022-23 టాలెంట్ టెస్ట్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి లో పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న విద్యార్థిని నిహ అనే విద్యార్థిని 2 ర్యాంక్, 5వ తరగతికి చదువుతున్న నిశాంత్ రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంక్ సాధించారు. సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్‌లో సీఎల్‌బీ ఆధ్వర్యంలో నిహ, జశ్వంత్‌కి ఫీల్డ్. మేమొంటో, సర్టిఫికెట్‌తో సత్కరించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, డైరెక్టర్ కరుణాకర్ స్కూలు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అభినందనలు తెలిపారు.



విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

• ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్

నవ తెలంగాణ -వెల్దండ

నేటి విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాచూర్, పోతేపల్లి, అజిలాపూర్ గ్రామాలలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేద విద్యార్థులకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యం తో అనేక రకాలుగా విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతూ అండగా ఉంటున్నారని అమే పేర్కొన్నారు.పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు , దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జయమ్మ పర్వతాలు, నాయకులు చిత్తరంజన్ దాస్ , రాఘవేందర్, కిరణ్ యాదవ్, తానేష్ యాదవ్, వెంకటయ్య, వెంకటేష్, సుధీర్, జయరాం, రమేష్, సుధీర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



డయాలసిస్ కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ - కొల్లాపూర్

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో కిడ్నీరోగుల బాధలను తీర్చేందుకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సోమవారం కొల్లాపూర్ పట్టణం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్‌వారు ఏర్పాటు చేసిన ఆర్వో మంచి నీటి ప్లాంటును ప్రారంభించారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రం సత్య సాయి టాకీస్ కాలనీకి చెందిన. ఎస్ సరస్వతి భర్త భీముడుకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.50,500ల చెక్కును వారికి అందజేశారు. మండల పరిధిలోని సోమశిలలో రాములవారి ఆలయ ధ్వజస్తంభాన్ని ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రామాపురం చివర్లో వంద పడకల హస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పలు కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఒకప్పుడు డయాలసిస్ చేసుకోవాలంటే నాగర్‌కర్నూల్, వనపర్తికిగానీ వెళ్లే పరిస్థితుల నుంచి నేడు కొల్లాపూర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. నియోజకవర్గంలో దాదాపు 40మందికి పైగా డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారు ఎక్కడికి వెళ్లకుండా కొల్లాపూర్‌లోనే చికిత్స చేసుకోవచ్చన్నారు. గత సంవత్సరంలో ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా కొల్లాపూర్‌లో మాతశిశు సంరక్షణ ఆసుపత్రిని ప్రారంభం చేసుకున్నామని, వందపడకల ఆసుపత్రి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్‌నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్థోమత లేక చికిత్సకు ఇబ్బందులు పడుతున్న వివిధ మండలాలకు చెందిన నలుగురికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధినుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం హైదరాబాదులో ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ రాములు చెక్కులను అందజేవారు. అచ్చంపేట పట్టణానికి చెందిన పాతీమ బేగం తండ్రి సమిజుద్దీన్‌కు ఒక లక్షా, సిద్దాపూర్ నివాసి రాముడు తండ్రి చంద్రయ్యకు 16 వేలు, కల్వకుర్తి మండలం, సుద్దకల్ వాసి శేఖర్ రెడ్డికి రూ. 60 వేలు, సరూర్‌నగర్ వాసి యాదమ్మకు రూ. 60 వేల చెక్కులను అందచేశారు.

ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని ఈనెల 24 నుంచి 27వరకు జరిగిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి దంపతులకు స్వామివారి ఆలయం ఆవరణలో పూజారులు చక్రస్నానం చేయించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన సొంత గ్రామం అవంచలో తన సొంత డబ్బులు వెచ్చించి స్వామివారి ఆలయం నిర్మించిన విషయం తెలిసిందే. ఆలయ నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 24 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. 108 కళాశాలతో శ్రీవారికి పూజలుచేశారు. రెండోరోజు స్వామివారి ఆలయం ఆవరణలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. మూడవరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి భూదేవి శ్రీదేవి కళ్యాణ ఉత్సవాలను కమనీయంగా నిర్వహించారు. రాత్రివేళ స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈనెల 27న చివరిరోజు సోమవారం ఎమ్మెల్యే దంపతులచే చక్రస్నానం చేయించి చేయిం చారు. సాయంత్రం పుష్పయాగం నిర్వహించి ఎద్దుల బండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కారు పాములలో కిడ్నీవ్యాధితో బాధపడుతున్న రేషన్‌షాప్ డీలర్ శరత్‌బాబు రెండురోజుల క్రితం మృతిచెందాడు. సోమవారం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీఎం ఆర్‌ఎఫ్ నిధుల కింద మెరుగైన వైద్యంకోసం గతంలో డబ్బులు ఇప్పించడం జరిగిందని దురదృష్టవంతు ఆయన మరణించడం చాలా బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బైక్‌పై నుంచి కిందపడి తీవ్రగాయాలైన యువకు డు బాలపేరును ఇంటికి వెళ్లి పరామర్శించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు భరోసాను ఇచ్చారు. అయనతోపాటు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెల్దండ శ్రీధర్ రావు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెల్దండ శ్రీధర్‌రావు ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి వెంకటేశ్వర రావు సోమవారం తెలిపారు. అచ్చంపేటబార్ అసోసియేషన్ ఎన్నికలు మార్చి 27న నిర్వహించగా అధ్యక్షు డిగా వెల్దండ శ్రీధర్‌రావు తన సమీపఅభ్యర్థి రామచంద్రారెడ్డి పై 19ఓట్ల మెజా రిటీతో గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా గంజి సు ధాకర్,ఉపాధ్యక్షుడిగా ఎండీకౌసెర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని తెలిపారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 మంగళవారం 28 మార్చి 2023

ఘనంగా వీడ్కోలు సమావేశం



ఊట్కూర్: మండల పరిధిలోని బిజ్వార్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదోతరగతి విద్యార్థుల కు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దనుంజ యుడు మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, మోహన్‌రావు, మహేష్, జ్యోతి, మనోహర్, హర్షద్, పద్మ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాలు

- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం

అలంపూర్: నిత్యం మనిషి తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడంతో శరీరా నికి అవసరమయ్యే పోషకాలు సమపాలలో అందుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని అంగన్వాడీ సెంటర్‌లో పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జొన్నలు, సజ్జలు, పెసర్లు, అలిచింతలు, రాగులు, మినుముల వంటి చిరుధా న్యాలను ఆహార పదార్థంగా, నానబెట్టిన మొలకలరూపంలో తీసుకోవడంతో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం శరీరానికి అందుతాయని, పాల కుర, తోటకూర, మెంతంకూర వంటి ఆకుకూరలను తీసుకోవడంతో రక్తహీనత తగ్గుతుందని తెలిపారు. పోషకాహారాలను అన్నిరకాల వయస్సు వారు తీసుకోవడం ద్వారా ఆరోగ్య వంతులుగా జీవించవచ్చునని సూచించారు. కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ పర్వనబేగం, అంగన్వాడీలు ఏమె లమ్మ, సావిత్రి, శాంతమ్మ, నర్మద, మాధవి, లక్ష్మీదేవమ్మ లక్ష్మీకాంతమ్మ, రూపాప్రియ, భారతి పాల్గొన్నారు.



మున్సిపాల్టీలో ఆదాయ వనరులు మరింత పెంచుకోవాలి

- కలెక్టర్ ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులు మరింత పెంచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో సోమవారం 2023- 24 బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ఏడాది ఖర్చుచేసిన వివరాలను చదివి వినిపించారు. 2022- 24 ఆర్థిక సంవత్సరంలో 44 కోట్ల 30 లక్షల 50 వేల రూపాయలు ఖర్చు చేసేందుకు పాలకవర్గం ఆమోదం పొందింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలు మరింత వేగవంతం చేయాలని అన్నారు. ఏ మున్సిపాలిటీ అయినా రుణాలు తీసుకోవడం సర్వసాధారణమని అయితే తీసుకున్న అరుణాలపై ఆదాయం సమకూర్చుకునేందుకు పాలకవర్గం కృషి చేయాలని కోరారు. మునిసిపాలిటీలో కలిసిన గ్రామపంచాయతీలు, కొత్తగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కల్వకుర్తి పట్టణం హైదరాబాద్ కు అతి సమీపంలో ఉండడం వల్ల వేగవంతంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ స్కూల్ మే ళా

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో సోమవారం ప్రీ స్కూల్ మీలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ పక్వాడా చిరుధాన్యాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురయ్య గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత, హెల్త్ సూపర్వైజర్ ఆశమ్మ, వైష్ణవి, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సీనియర్ సహాయకుడికి వీడ్కోలు

- తాసిల్దార్ తబితా రాణి



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఎంఆర్ఐగా పదోన్నతి పొంది అమ్రాబాద్ మండల కేంద్రానికి బదిలీ కావడంతో సోమవారం తాసిల్దార్ తబితారాణి, రెవెన్యూ సిబ్బంది వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికినట్లు తాసిల్దార్ తబితా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్, గిర్దావర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ

కోడేరు: ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నర్సాయిపల్లిలో గడప గడపకు తిరిగి పేదల సమస్యలను కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జి డాక్టర్ పగిడాల శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాలూకా అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని ఆయన గుర్తు చేశారు. మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు ఉడత రామస్వామి, పుల్లండి మైబూస్, గోపాలకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

మైక్రో ఫైలేరియా క్రిమిపై శిక్షణ



బిజినపల్లి: మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పాలెంలో జరిగిన ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే కార్యక్రమానికి విచ్చేసిన మెడికల్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బందికి స్టేట్ టీఓటీ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్,సైదులు ఎండమాలజిస్ట్ శిక్షణ ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్‌లాల్ మాట్లాడుతూ ఒకటవ తరగతి, రెండవ తరగతి పిల్లలకు రక్త పరీక్ష నిర్వహించి వారి శరీరంలో మైక్రో ఫైలేరియా క్రిమీ ఉన్నదా లేదా తెలుసుకోవాలని ఉద్దేశంతో శిక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. ఇందుకు 10 సర్వేటీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క టీంలో ఒక మెడికల్ ఆఫీసర్ , సూపర్వైజర్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఎల్ టీ ల్యాబ్ టెక్నీషియన్ కలిసి స్కూల్ ను విజిట్ చేసి అందులో ఉన్న ఒకటి , రెండో తరగతి పిల్లలకు పరీక్ష చేస్తారన్నారు. ఒక సర్వే టీం 150 నుంచి 200 మంది పిల్లలకు పరీక్ష చేయాలని సూచించారు.

పురస్కార్ అవార్డుకు గుడ్ల నర్వ ఎంపిక

బిజినపల్లి: మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి మహిళా స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో జాతీయ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ పనితీరుపై ఈ అవార్డు రావడం జరిగిందని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ఎంపీఓ రాముల నాయక్ చేతుల మీదుగా సర్పంచ్ సురభి మహేష్‌రావు పంచాయతీ కార్యదర్శి బాలమణి సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ అవార్డు మండలస్థాయి, జిల్లాస్థాయిలో రావడం చాలా సంతోషమని గ్రామానికి ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ -తెలకపల్లి

మండలంలోని ఆలేరులోని పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ట వేదపండితులు పురోహితుల సమక్షంలో అశేష జనవాహిని, భక్తుల ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించినట్లు సర్పంచ్ మార్పాకుల జ్యోతి వెంకటరమణగౌడ్ తెలిపారు. ఆంజనే యస్వామి శివాలయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రజలకు తీర్థప్రసాదాలు అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుణాకర్, వార్డుసభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు, బంధువులు పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లౌకికత్వాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



- కార్పొరేట్ల చేతుల్లో దేశ సంపద
- నోట్ల రద్దుతో ఐదు లక్షల కోట్ల నష్టం
- రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి రాకుండా చూడాలి
- సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ-నారాయణపేట టౌన్/అలంపూర్

మతోన్మాద పాలకుల నుంచి లౌకికత్వాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో జనచైతన్య యాత్ర బహిరంగ సభను సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ, టి.సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.. స్విస్ బ్యాంకులో ఉన్న 75లక్షల కోట్ల నల్లధనం తీసుకొచ్చి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని కేంద్ర విఫలమైందని, పెద్దనోట్ల రద్దుతో దేశసంపదలో రూ. 5లక్షల కోట్లు నష్టం జరిగిందని, రైతు నల్లచట్టాలతో రైతుల మనుగడ కరువుతోందని, దేశ సంపద రూ. 45 లక్షల కోట్లు ఉండగా కార్పొరేట్ల చేతుల్లోనే రూ. 28 లక్షలకోట్ల సంపద పోగు పడిందని తెలిపారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కనీస అవసరాలైన ఇల్లు, విద్య, వైద్యం, ఉపాధికి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ల చేతులకు అప్పగించిందన్నారు. బీజేపీ పాలనపై వ్యతిరేకంగా మాట్లాడే వారిపై ఈడి కేసులతో బెదిరింపులకు గురి చేస్తోందని, రాజ్యాంగ సంస్థలను కొప్పెట్లా పెట్టుకుని పాలన చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి రాకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆగర్దొడ్డి వెంకటరాములు, ఎన్వి రమణ, రమ, విజయ్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జేఏసీ నాయకులు మధుసూదన్‌బాబు, వైఎస్ఆర్టీపీ నాయకుల అత్యూర్ రహమాన్, టీజేఎస్ నాయకులు ఆలూరు ప్రకాష్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, నర్మద, జి.రాజు, మద్దిలేటి, ఈదన్న, పరంజ్యోతి, ఉప్పేరు నరసింహ, బి. రాములు, సీపీఎం రాష్ట్ర నేతలు రమణ, ఎస్ వి రమ, ధర్మ నాయక్, అరుణ, జ్యోతి ప్రసం గించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, బలరాం, పుంజనూరు ఆంజనేయులు, జోషి ,గోవిందరాజు ,దస్తప్ప ,బాలప్ప, కాశప్ప, శివకుమార్, బొమ్మను పాడు బలరాం, మహమూద్ అలీ, నరహరి ,బాలకృష్ణ, హనుమంతు, సాయి బాబా, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, ప్రజలు , సిపిఎం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించాలి: కలెక్టర్



నవతెలంగాణ- ధరూర్

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు, తాసిల్దారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 85 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్ 3, ధరణికి సంబంధించిన 75భూ సమస్యలపై, రెండు పడకల గదులకు సంబంధించి 7 దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరకస్తుదారుడికి వివరించారు. ఉండవెల్లి, ధరూర్, మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాసిల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని రెండు పడకల గదులకోసం నిర్వహించిన వార్డు సభలలో వచ్చిన అభ్యంతరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రీ వెరిఫికేషన్ పకడ్బందీగా చేయాలనీ కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో సబంధిత అధికారులు, టీం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి వార్డుల వారిగా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి రి వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించాలని, వారు అద్దె ఇంట్లో ఉన్నారా, వారు ఎన్నిరోజుల నుంచి ఆ ఇంటిలో నివసిస్తున్నారు ఏ రీజన్ ద్వారా అనర్హులుగా ఉన్నారు. పూర్తివివరాలు తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పూర్తి వివరాలతో రెండు రోజులో రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయని వారు ఉంటే సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో ఈ నెల 31వరకు దరఖాస్తు సమర్పించావచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఏఓ యాదగిరి, సూరింటెండెంట్ రాజు, తాసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయ్యొద్దు..



నవ తెలంగాణ -వెల్దండ

దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ అన్నారు. సోమవారం బైరాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో అభియాన్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడు తూ.. అనాడు కాంగ్రెస్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, స్వయంపాలన కోసం ఉద్యమించి రక్తం ధారపోసి ఈ దేశాన్ని నిర్మించి, అభివృద్ధికి పునాదులు వేస్తే నేడు మోడీ ఆర్థిక కుబేరులతో జతకట్టి దేశ సంపదను లూటీ చేస్తూన్నారని ఆయన ఆరోపించారు. గతఎన్నికల సమయంలో ఎన్నో ప్రజా సంక్షేమ వాగ్దానాలు గుప్పించి నేడు ఆ హామీలను అదమరిచి జాతి,మత, ప్రాంత,కుల ప్రేరేపిత దాడులకు ఉసిగొల్పుతూ పబ్బం గడుతున్నారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో కెసిఆర్ రాక్షసానంద పాల నలో ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతుంటే సకల సౌకర్యాల ప్రగతి భవన్ వేదికగా కల్వకుంట్ల కుటుంబం ఆర్థిక దోపిడీకి తెరలేపి అక్రమాలు,భూ కబ్జాలతో చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి సంపన్నులుగా రాజ్యమేలు తున్నారని వారు అన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలు సంక్షేమ ఉద్యోగ, ఉపాధిల పట్ల ఒకే భావజాలంతో పథకాలను రూ పొందించి ఆచరణ సాధ్యంకాని హామీలను వెదజల్లి మోసం చేశారని వారు అన్నా రు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మం డల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అ ధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, శేఖర్, నాయకులు వెంకటయ్య, ఆల్లాజీ, రామ స్వామి, రమేశ్, సురేష్, అబ్బయ్య, కృష్ణయ్య ,జంగయ్య, ఈదమయ్య, పెద్దయ్య, గొలుసం అంజయ్య కార్తిక్,శ్రీకాంత్, భగవంత్, అంకోజీ తదితరులు పాల్గొన్నారు.

30న సీతారాముల కల్యాణం

మాగనూర్: శ్రీరామనవమిని పురస్కరించుకుని మండలంలోని నేరడగంలో ఈ నెల 30న వీరాంజనేయ స్వామివారి దేవాలయం, సీతారామచంద్రమూర్తుల కల్యాణం , పంచమసిద్ధలింగ మహాస్వాముల వారి దివ్య సన్నిధిలో జరుగునునని ఎన్. బద్రిసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కి విరాళాలు ఇచ్చిన భక్తులకు సన్మాన కార్యక్రమం , క్రీడారంగంలో విశేష కృషికి నేరడగం గ్రామ యువనాయకులు బీ.చంద్రశేఖర్ రెడ్డి వారికి స్పోర్ట్స్ పర్సనాలిటీ ఇయర్ 2022 పురస్కారం వారికి అందజేయనున్నట్లు చెప్పారు. సీతారామచంద్ర మూర్తుల కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అభివృద్ధి చేయడానికి 70 ఏళ్లు సరిపోలేదా?

- గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ- మల్దకల్

గద్వాల నియోజకవర్గంలోని ఏ గ్రామం చూసినా అభివృద్ధికి నోచుకోకుండా దూరంగా నెట్టి వేయబడ్డాయని మా గ్రామాలను అభివృద్ధి చేయడానికి మీకు 70 ఏళ్ళ సరిపోలేదా? అని గొంగళ్ల రంజీత్ కుమార్ అన్నారు. 11వ రోజుకు చేరిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూరు,గోనుపాడు, సంగాల,మర్లపల్లి,జిల్లెడబండ,ధరూర్ మండలంలోని పార్చర్ల గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగింది. సోమవారం శెట్టి ఆత్మకూరులోని గొంగళ్ల రంజీత్ కుమార్ ఉదయాన్నే వార్త పత్రికలను చదివిన అనంతరం పాదయాత్రకు సిద్ధమయ్యారు. గోనుపాడు, సంగాల గ్రామ శివారులోని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ఓ వ్యవసాయ పొలంలో మిర్చి పంట పొలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న కూలీ రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గంలోని ఏ గ్రామం చూసినా ఆ గ్రామాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని మా గ్రామాలను అభివృద్ధి చేయడానికి మీకు 70 ఏళ్లు సరిపోలేదా? అని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ఆయన అన్నారు. మీ పరిపాలనలో అనేక గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని అలాంటి సమస్యలను పరిష్కరించకుండా కేవలం గ్రామాల వైపు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి ఉందని, మీ పరిపాలన ఏ అభివృ ద్ధి పనులు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటివరకు అర్హులైన వారికి వివి ధ గ్రామాల్లో వృద్ధాప్య, వికలాంగు, వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లు అంద కుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయా గ్రామాలలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,లేక తాగునీటి సమస్యలతో గ్రామ ప్రజలు సతమ తమవుతున్నారని ప్రజలకు మేలు చేయాల్సిన పాలకులు 70 ఏళ్ల నుండి మరి ఏం చేస్తున్నారో ఈ ప్రాంతంలో అభివృద్ధి అంతా అంధకారంలో ఉందన్నారు. రాబో యే రోజులలో బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడంకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ పేదవర్గాల తరఫున ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు నాగేష్, వీరేష్, అవనిశ్రీ, రంగ స్వామి, పరశురాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపా ధ్యక్షుడు మునెప్ప, గట్టు మండల అధ్యక్షుడు బలరాం,నాయకులు ఆలూరు వెం కట్రాములు, జమ్మన్న, హనుమంతు, నర్సింహులు, అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఉపేంద్ర, రాము, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలే పార్టీకి సైనికులు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ-మల్దకల్

మండలం పరిధిలోని మల్లెందొడ్డిలో సోమవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి ఇంటింటికి అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అం దజేస్తున్న దేశంలో ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. నేడు మండలం అన్ని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు రావడం జరు గుతు ందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు, రైతులకు రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వంటి నగదు బదిలీ పథకాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలుతో పాటు మనఊరు -మనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ చైర్మన్‌జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, పీఎసీసీచైర్మన్ తిమ్మారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, కో -ఆప్షన్ బీఆర్ఎస్ నాయకులు సీతారాంరెడ్డి, మాణిక్యరెడ్డి, అజయ్, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఎల్లప్ప, శేషాద్రి నాయుడు, జయరాములు, భాస్కర్‌గౌడ్, చక్రధర్‌రెడ్డి, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

పేట నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా ముసట్ జ్యోతిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి నీ నూతన ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం. జ్యోతి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకెను అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవీ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మార్కెట్‌యార్డ్‌కు రైతులు తీసుకువచ్చిన పంట దిగుబడులు అన్నింటికీ ప్రభుత్వం అందించే మద్దతు ధర అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఏఎంసీవైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్, సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేపూరి రాములు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజావాణిలో తొమ్మిది ఫిర్యాదులు

నవ తెలంగాణ- కందనూలు

సోమవారం ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తొమ్మిది మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసుఅధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదులు 2, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని ఒక ఫిర్యాదు. తండ్రిని కొట్టిన కొడుకులపై చర్యల గురించి 01, పాత కేసు పురోగతిపై 01, భూతగాదాలు-02 , భూ పరిష్కారం ఒకటి, కొట్టిన వారిపై చర్యల గురించి ఒక ఫిర్యాదు వచ్చిందని తెలిపారు.

తాసిల్దార్‌పై ఎస్ఐ ఆగ్రహం

నవ తెలంగాణ -కృష్ణ

మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్‌పై ఎస్సై విజయ్ భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం స్థానిక మండల తాసిల్దార్ హిందూపూర్‌లో నూతన అంబేద్కర్ విగ్రహానికి అవసరమైన మొరంకోసం అంబేద్కర్ విగ్రహావిష్కరణ సంఘం నాయకులు వినతిమేరకు తాసిల్దార్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు అనుమతి ఇవ్వగా మోరం ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా స్థానిక ఎస్సై విజయ్‌భాస్కర్ ట్రాక్టర్లను అడ్డుకున్నాడు. దీంతో అంబేద్కర్ విగ్రహఆవిష్కరణ సంఘం సభ్యులు తాసిల్దార్ దృష్టికి తీసుకురాగా దీంతో ఎస్సై విజయ్ భాస్కర్ సివిల్ డ్రెస్‌లో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తాసిల్దార్‌తో వాగ్వాదానికి దిగి నువ్వు నన్ను అడగకుండా ఎలా అనుమతి ఇస్తావని, ఇకముందు తనను అడిగే అనుమతులు ఇవ్వాలని దురుసుగా మాట్లాడారు.. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కన్నా జగదీష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడిగా జువ్వ కృష్ణయ్య.

నవతెలంగాణ- వంగూరు

మండలానికి చెందినసీనియర్ జర్నలిస్టు జువ్వ కృష్ణయ్య టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా తాసిల్దార్ రాజునాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్ ఉప తాసిల్దార్ భీష్మ నాయక్ ఉన్నారు.

ఘనంగా గరుడస్తంభం ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- ధరూర్

మండలంలోని ఉప్పేరులో శివాంజనేయ స్వామి దేవాలయం, గణపతి, శివలింగం, ఆంజనేయస్వామి, నవగ్రహ, నాగదేవత ,బొడ్రాయి, ధ్వజస్తంభం, గరుడస్తంభం, ప్రతిష్ఠ మహెూత్సవంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్లయిన ఒక్క ఆర్ అండ్ ఆర్ సెంటర్లో మూడు పైసల పనులు చేయలేదన్నారు. ఉప్పేరులో 90శాతం పనులు నేను చేసిన పనులే.. అన్ని ఆర్ అండ్ ఆర్ సెంటర్లలో దేవాలయాలకు రూ.25 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. తక్కువ పడితే లెటర్ పెట్టి రూ.10 లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేసిన శిలాఫలకం తీసేశారని పేర్కొన్నారు. 9 ఏళ్ల తర్వాత తూతూ మంత్రంగా రంగులేసి శిలాఫలకాలు ఏర్పాటు చేశారు.. తొమ్మిదేళ్లు ఏం చేసింద్రో గద్వాల శాసనసభ్యుడు గుడి గుడి ముందర నిలబడి ఉప్పెరు గ్రామానికి ఏమీ అభివృద్ధి చేసిండో మాట్లాడారు.. ఉప్పేరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం పూర్తి చేస్తామని అన్నారు.. అన్ని ఆర్ అండ్ ఆర్ సెంటర్లకు స్కూలు, డ్రైనేజీ, రోడ్లు, సబ్‌స్టేషన్లు, గుడి, గ్రామ సావిడి, లైట్లు అన్ని తాను మంత్రిగా ఉన్నప్పుడే చేసిన పనులే.. రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడానికి ఒక్క పని చేసింది లేదన్నారు. ఓట్లు సమీపిస్తున్నందున ప్రజల ముందర ముఖం చెల్లదని గట్టుఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారు. చిన్నోని పల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించారు.